నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

రేగొండ, అక్టోబర్ 24: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత దోపతి సమ్మిరెడ్డి కుమారులు జీవన్‌రెడ్డి, మల్లారెడ్డి అత్తగారి గ్రామమైన వరికోల్‌కు కుటుంబ సభ్యులతో దసరా వేడుకలకు వెళ్లారు. అనంతరం నార్లాపూర్ చలివాగు చెక్‌డ్యాం వద్దకువెళ్లగా ప్రమాదవశాత్తు అందులో పడి ఇరువురు మృతి చెందారు. మంగళవారం మృతదేహాలను స్వగ్రామానికి తీసుకురాగా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ యువనేత గండ్ర గౌతమ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు సామల పాపిరెడ్డి, పసుల రత్నాకర్ ఉన్నారు.

సమావేశంలో పాల్గొన్న వార్డు ముఖ్య నాయకులు

'గండ్ర'ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 24: బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని 22వ వార్డు ముఖ్య నాయకులు అన్నారు. మున్సిపాలిటీలోని 22వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు కటుకొజ్వల రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. గండ్ర నాయకత్వంలో నిబద్ధతతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, నాయకులు బుర్ర కుమారస్వామి, బుర్ర సదానందం, చంద్రమౌళి, బాలాజీ, మహిళా అధ్యక్షులు ఓరుగంటి లక్ష్మి, పద్మక్క, బండారు మల్లయ్య చారి, రాజయ్య పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

మహదేవపూర్, అక్టోబర్ 24 : మండల కేంద్రంలో ఈనెల 26న ఉదయం 10 గంటలకు మహదేవపూర్, పలిమెల మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ పాల్గొంటారని, బీఆర్ఎస్ శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గణపురం, అక్టోబర్ 24: మండంలోని బుద్దారం గ్రామానికి చెందిన పెరుమాండ్ల సారయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు అంబట్‌పల్లి సంపత్‌రావు, నాయకులు అమరాజు తిరుపతి, కొంతం గణపతి, చెలమల్ల మొగిలి, నల్లబెల్లి రవీందర్‌రావు, అచ్చునూరి సంపత్, కట్ల పవన్, డీ రంజిత్, జానపట్ల భాస్కర్, హఫీజ్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉత్సవ విగ్రహాల నిమజ్జనం

దుర్గాదేవి ఉత్సవ విగ్రహానికి శోభాయాత్ర

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 24: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. పట్టణంలోని కృష్ణకాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని డప్పుచప్పుళ్లు, భక్తి శ్రద్ధలతో కోలాటాలు, కీర్తనలు పాడుతూ అంబేద్కర్ సెంటర్ వరకు భక్తులు వచ్చారు. అనంతరం కాళేశ్వరంలోని గోదావరి నదిలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కృష్ణకాలనీ భక్తులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: లక్ష్మీనగర్‌లో జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న భక్తులు

చిట్యాల: జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న వేద పండితులు

ఘనంగా విజయదశమి వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- రావణాసుర ప్రతిమల దహనం
- గ్రామగ్రామానా సందడి వాతావరణం

మొగుళ్లపల్లి: జమ్మి పూజలో పాల్గొన్న ప్రముఖులు, ప్రజలు

రేగొండ/ మహాముత్తారం/ చిట్యాల/ కాటారం/ అక్టోబర్ 24: గ్రామ గ్రామాన విజయ దశమి(దసరా) వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సంప్రదాయం ప్రకారం వేడుకలు జరుపుకొన్నారు. ఉదయమే ఇంటిల్లిపాది దేవాలయలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, దైవ దర్శనాలు చేసుకొన్నారు. అనంతరం ఇంట్లో విందు భోజనలు చేసి బంధువులకు మిత్రులకు స్వీట్లు పంపిణీ చేశారు. పరస్పరం అలయ్ బలయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఆయుధ పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ కూడలి వద్ద రామ్‌లీలా (రావణాసుర వధ) నిర్వహించి, జమ్మి చెట్టు వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం కోసం గ్రామ శివారులకు కుటుంబ సమేతంగా వెళ్లి వీక్షించారు. రేగొండలో ఎంపీపీ పున్నం లక్ష్మి, జడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచులు ఏ నిషిధర్‌రెడ్డి, ఎన్ శ్రీనివాసరావు, కే రంజిత్, కే రాణీ మధుసూదనరెడ్డి, డీ సంధ్య, పీ సంతోష్, ఏ చందు, సీ రాజు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. మల్హార్‌లో ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సేఫ్టీ ఆఫీసర్ సురేశ్‌బాబు, డీజీఎం విశ్వ ప్రసాద్, రవికుమార్, భక్తులు, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలో దసరా సందర్భంగా దేవాలయాలు, దుర్గామాత మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకొని భక్తి పారవశ్యంతో మునిగితేలారు. ఆయుధ, వాహన పూజలతో సందడి చేశారు. కేటీకే-6 ఇంక్లైన్, కేటీకే-5 ఇంక్లైన్, కేటీకే-5 ఇంక్లైన్ బొగ్గు బావుల వద్ద అమ్మవారికి నవరాత్రుల్లో చివరి రోజు పూజలు చేశారు. జమ్మి చెట్టుకు పూజలు చేసి అలయ్ బలయ్ తీసుకున్నారు.

టేకుమట్ల: దసరా వేడుకల్లో పాల్గొన్న ఎస్సై సుధాకర్

మహదేవపూర్: పూజలు చేస్తున్న నిర్వాహకులు

రేగొండ: పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

కాటారం: పోలీస్ స్టేషన్‌లో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్

మల్హార్ : పూజలు చేస్తున్న ఏఎంఆర్ అధినేత మహేశ్వర్‌రెడ్డి

కనులపండువగా దుర్గాదేవి శోభాయాత్ర

- తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు
- గోదావరిలో నిమజ్జనం

కాటారం: దుర్గామాత విగ్రహం వద్ద పూజలో పాల్గొన్న భక్తులు

కాటారం, అక్టోబర్ 24: దుర్గామాత శోభాయాత్ర మంగళవారం సాయంత్రం వైభవంగా జరిగింది. దేవీ శరన్నవత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమాత విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పురవీధుల్లో ఊరేగించారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలు, అలంకారాల్లో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. శోభాయాత్రలో మహిళలు కోలాటాలు, దాండియా నృత్యాలు ప్రదర్శించారు. అమ్మవారికి మంగళ హారతులతో స్వాగతం పలికి మొక్కులు సమర్పించారు. అనంతరం కాళేశ్వరం గోదావరి నదిలో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు అనంతుల శ్రీనివాస్, పవిత్రం శ్రీనివాస్, బచ్చు ప్రకాశ్, బచ్చు అశోక్, కలికోట శ్రీనివాస్, అనంతుల రమేశ్ బాబు, చీమల రాజు, బీరెల్లి అంజన్న, సూర్యనారాయణ, రవీందర్, విజయభాస్కర్, అల్లాడి శ్రీనివాస్, చంద్రమౌళి, మహేశ్, కిరణ్, ఓంప్రకాశ్, నవీన్, రమేశ్, తిరుమలేశ్, నగేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహదేవపూర్,(కాళేశ్వరం): మండల కేంద్రంలోని గర్భగౌరీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన రహదారుల గుండా ఉత్సవ కమిటీ సభ్యులు శోభాయాత్ర నిర్వహించగా, భక్తులు అమ్మవారికి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కాళేశ్వరం అమ్మభవానీ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానంలో ప్రధాన అర్చకుడు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు పూజలు చేశారు. యాగశాలలో చండీ హోమం, బలిహరణ, పూర్ణాహుతి నిర్వహించారు. మహా ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉత్సవ మూర్తులను పల్లకీసేవలో ఊరేగించి గోదావరిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్‌రావు, ఈవో మహేశ్, సర్పంచ్ శ్రీపతిబాపు, అర్చకులు మాడుగుల చంద్రశేఖర శర్మ, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, ధర్మకర్తలు అడుప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.